క్లుప్తంగా

పేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి



కవ్వగుంటలో జగనన్న లే అవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పెదవేగి : పేదలందరికీ గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న కాలనీలను ఏర్పాటు చేసిందని పెదవేగి ఎంపీడీవో జి.రాజ్ మనోజ్ అన్నారు. ఈ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన సూచించారు. పెదవేగి మండలం కవ్వగుంటలో జగనన్న కాలనీలో పర్యటించిన ఆయన ఇళ్ల నిర్మాణాల తీరు తెన్నులను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా జగనన్న కాలనీల్లో రహదారులు, విద్యుత్, తాగునీరు, డ్రెయిన్ల సాకర్యాలను కల్పిస్తున్నట్టు ఎంపీడీవో చెప్పారు.

పథకాలు అందని అర్హులను గుర్తించండి



ఉంగుటూరు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీలక్ష్మి

ఉంగుటూరు: అర్హత ఉండి పథకాల లబ్ధిపొందని వారిని గుర్తించడంతో పాటు సాంకేతిక లోపాలను సవరించి అర్హత ప్రామాణాలను పెంపొందించడమే సురక్ష పథకం లక్ష్యమని ఉంగుటూరు ఎంపీపీ గంట శ్రీలక్ష్మి అన్నారు. పంచాయతీ కార్యదర్శి గిరిధర్ అధ్యక్షతన స్థానిక పంచాయతీ సామాజిక భవనంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, నాయకుడు కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, మహిళా మండలి అధ్యక్షురాలు మంద జయలక్ష్మి పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

గణపవరం: ఐదేళ్లలోపు పిల్లల్లో అతిసార వ్యాధి నివారణకు ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్లెట్లు ఉపయోగపడతాయని పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, పి.కిరణ్మయి అన్నారు. శనివారం గణపవరం పట్టణంలోని సచివాలయాల పరిధిలో అతిసార నివారణ పక్షోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థిని సుధారాణికి బ్రిలియంట్ అవార్డు



నారాయణపురం జూనియర్ కళాశాల విద్యార్థి సుధారాణిని సత్కరిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని పున్నాని సుధారాణి సీఈసీలో జిల్లాస్థాయిలో ప్రథమంలో నిలిచి బ్రిలియంట్ అవార్డుకు ఎంపికై ంది. ఏలూరులో నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో సుధారాణి కలెక్టరు ప్రసన్న వెంకటేష్ చేతులు మీదుగా సర్టిఫికెట్, రూ.50 వేలు నగదు ప్రోత్సాహకం అందుకుంది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమంలో నిలిచి ప్రశంసాపత్రం అందుకున్న విద్యార్థిని సుధారాణిని పలువురు అభినందించారు.

అండర్‌పాస్ నిర్మాణం



దెందులూరు- అలుగులగూడెం మధ్య నిర్మిస్తున్న రైల్వే అండర్‌పాస్

దెందులూరు: దెందులూరు– అలుగులగూడెం మధ్య రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. ఇప్పటి వరకు గేటు విధానం ఉండటంతో దశాబ్దాల కాలంగా 15 గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గేటుతో సంబంధం లేకుండా వాహనాలు, ప్రయాణీకులకు రాకపోకలు ఎటువంటి అంతరాయం లేకుండా రైల్వేశాఖ అండర్ పాస్ నిర్మాణ పనులను చేపట్టింది. మరో రెండు నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని రైల్వే విభాగం డీఈ వెంకటేశ్వరరావు వివరించారు.



భీమడోలు ఉన్నత పాఠశాలలో చిన్నారులను సత్కరిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, సర్పంచ్ తదితరులు



కొవ్వలిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఏఎంసి వైస్ చైర్మన్ కాటి సుధాకర్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం



రాచూరు హైస్కూల్లో బహుమతులు సర్టిఫికెట్లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ సింగిరెడ్డి సూర్యనారాయణ

అట్టహాసంగా 'జగనన్న ఆణిముత్యాలు'

భీమడోలు: అందరూ చదువుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్ అన్నారు. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు పతకాలను అందించి ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి మంచిగా చదువుకుని ఉన్నత స్థితికి చేరాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకం

దెందులూరు: విద్యార్థుల భవిష్యత్తు, భద్రత, సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ అన్నారు. శనివారం కొవ్వలి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శర్మ అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గొరిపర్తి శ్రీదేవి, కాపుదాసి ప్రదీప్, పిల్లి కిరణ్మయి శ్రీని జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు సత్కరించారు. వారికి ప్రభుత్వం మంజూరు చేసిన నగదు ప్రోత్సాహకం, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులను అభినందించారు.



కైకరం హైస్కూల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి

విద్యకు అధిక ప్రాధాన్యం

ఉంగుటూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యనిస్తున్నారని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. శనివారం ఉంగుటూరు, కైకరం, రాచూరు, బొమ్మిడి, బాదంపూడిలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఆయా హైస్కూళ్లలో నిర్వహించారు. ఉంగుటూరు సభలో పాల్గొన్న ఎంపీపీ గంట శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యకోసం ప్రభుత్వం రూ.వేల కోట్లు ఖర్చు చేస్తోందని అన్నారు. ఉంగుటూరు హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు అయిన ఆణిముత్యాలకు సర్టిఫికెట్లు, నగదు పంపిణీ చేసి సత్కరించారు. ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు హైస్కూలు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కై కరం హైస్కూలు హెచ్ ఎం ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జరిగిన ఆణిముత్యాలు బహుమతి ప్రదానంలో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి పాల్గొని విద్యార్థులను సత్కరించారు. వైసీపీ నాయకులు పుప్పాలగోపి, కొరిపల్లి శ్రీను, నక్క శ్రీను, ఎంఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. బాదంపూడి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం ఎంవీ భాస్కరరావు అధ్యక్షత వహించగా, సర్పంచి కంకట పద్మలీల ఎంపిటిసి తప్పెట్ల వరలక్ష్మి, ఉపసర్పంచి దాసరి అప్పన్న, పేరంట్సుకమిటి చైర్మెన్ మారిశెట్టి సాయి దుర్గరావు లు పాల్గొని విద్యార్థులను సత్కరించారు. రాచూరులో వైస్ ఎంపీపీ సింగిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచి సీతమ్మ పాల్గొని విద్యార్థులను సత్కరించారు. హెచ్ ఎం విజయకుమార్ అధ్యక్షతన జరిగింది. బొమ్మిడి హైస్కూల్లో హెచ్ ఎం పాలమూరి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి మద్దాల రాధాకుమరి పాల్గొని విద్యార్థులను సత్కరించారు. పాఠశాల చైర్మెన్ నాగబాబు , మద్దాల త్రిమూర్తులు, గుదే శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు

పెదపాడు : విద్యా వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, మెడల్ అందించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరారావు మాట్లాడుతూ విద్యారంగాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిభావంతులకు అప్పన ప్రసాద్ నగదు ప్రోత్సాహకం అందించారు. సర్పంచ్ చిన్నాల ఝాన్సీరాణి, పీఎంసీ చైర్మన్ చింతా రమాదేవి, హెచ్‌ఎం తోట పుష్పావతి పాల్గొన్నారు.

దెందులూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా హేమ

దెందులూరు: దెందులూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా హేమ నియమితులయ్యారు. ఇప్పటి వరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టు ఖాళీగా ఉండటంతో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. మండల ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న గాయత్రి ఏలూరు తహసీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా వెళ్లారు. ఆమె స్థానంలో ఉంగుటూరు మండలం నుంచి శేఖర్‌బాబు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ నియమితులయ్యారు.

నేడు మెగా వైద్య శిబిరం

దెందులూరు: పోతునూరు గ్రామంలో ఆదివారం జెడ్పీ హైస్కూల్లో సీఆర్‌రెడ్డి మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సర్పంచ్ బోదుల స్వరూప్ తెలిపారు. సీఆర్‌ఆర్ మహిళా కళాశాల పోతునూరును దత్తత తీసుకుందని, ఎన్ఎస్ఎస్ యూనిట్, రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు, ఉన్నత్ భారత్ అభియాన్, కళాశాల రోటరాక్ట్ క్లబ్ సహకారంతో కంటి, చెవి, ముక్కు, గొంతు, స్త్రీ, దంత, గుండె వ్యాధులతో పాటు సాధారణ వ్యాధులకు వైద్య నిపుణులు వైద్య పరీక్షలు చేస్తారని, ఈ అవకాశాన్ని సమీప గ్రామాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఏలూరు టౌన్: అనారోగ్యంతో ఒక వ్యక్తి విషం తీసుకుని ఏలూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దెందులూరు మండలం సానిగూడెంకు చెందిన కళ్లెం నాని (40)కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాని కూలిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంత కాలంగా కడుపులో నొప్పి భరించలేక ఈనెల 15తేదీ రాత్రి విషం తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురైన నానిని బంధువులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు మెడికో లీగల్ కేసు నమోదు చేసి హాస్పిటల్ ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. దెందులూరు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

సర్కార్ బడులను బలోపేతం చేసిన సీఎం జగన్



భీమడోలు-4లో చిన్నారులకు పుస్తకాలు అందిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ



మేధినరావుపాలెంలో మాట్లాడుతున్న సర్పంచ్ దుర్గాకుమారి



పెదనిండ్రకొలను జెడ్పీ స్కూల్లో విద్యాకానుక అందిస్తున్న జెడ్పీటీసీ కోడే కాశి

భీమడోలు: ప్రభుత్వ బడులను బలోపేతం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అన్నారు. భీమడోలు–4 ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న విద్యా కానుక కిట్లను చిన్నారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఝాన్సీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు పాము సునీతామాన్‌సింగ్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా జగనన్న పథకాలు నిలిచాయన్నారు. విద్యా కానుక కిట్లలో ఏడు వస్తువులతో పాటు చిన్నారులకు సంపూర్ణ పోషక విలువలు గల ఎండీఎం, చదువులకు భరోసా కల్పించేందుకు ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు. పాఠశాలలు తెరిచిన నాడే విద్యా కానుక కిట్లను అందిస్తూ చిన్నారుల చదువులకు భరోసా కల్పిస్తుందన్నారు. పాఠశాలలోని 60 మంది చిన్నారులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బుల్లిదొర, టీచర్లు ఎం.శరీన్, కె.పరమానందం, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

దెందులూరు: జగనన్న విద్యాకానుకను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని మేధినరావుపాలెం సర్పంచ్ ఎం.దుర్గాకుమారిరాజు అన్నారు. శనివారం మేధినరావుపాలెం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వగ్వాల హరి సీతారామయ్య అధ్యక్షతన విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ అందజేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ చల్లా రమేష్, ఎండీఎం కమిటీ సభ్యులు, గ్రామస్తులున్నారు.

పెదనిండ్రకొలను జెడ్పీ స్కూల్లో..

నిడమర్రు: పెదనిండ్రకొలను జెడ్పీస్కూల్లో జేవీకే కిట్లు శనివారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ కోడే కాశి మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనేదే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమన్నారు. వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ కోడూరి రాంబాబు, వైఎస్ ఎంపీపీ బండిరమణవిస్సాకు. సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, హెచ్‌ఎం టీవీ సత్యనారాయణ తదితరులున్నారు.

చురుగ్గా ఆనంద నిలయం నిర్మాణం

ఉంగుటూరు: వృద్ధులకు ఆశ్రయం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉంగుటూరులో దాతలు ముందుకు వచ్చి ఆనంద నిలయం నెలకొల్పుతున్నారు. దేశ విదేశాల్లో స్థిరపడ్డ వారు తమ తల్లిదండ్రుల బాగోగులు చూసుకోలేని పరిస్థితిలో వారిని ఈ ఆశ్రమంలో ఉంచవచ్చు. వారసులు లేని వారు, ఒంటరి వృద్ధులు ఈ ఆనంద నిలయంలో ఉండవచ్చు. ఇక్కడ ఉండే వారి నుంచి కొంత నిర్వహణ ఖర్చును తీసుకుంటారు. ఆర్థిక స్తోమత లేని వారు తమకు వచ్చే పింఛను వృద్ధాశ్రమానికి అందించి ఉండవచ్చు. ఆశ్రమం నిర్మాణానికి దాత కొండ్రెడ్డి లీలావతి ఎకరం పొలాన్ని కేటాయించారు. తాడేపల్లిగూడెంకు చెందిన చింతలపూడి చిన్న వీర్రాజు రూ.కోటి వృద్ధాశ్రమం నిర్మాణానికి అందించేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటికి ఆయన రూ.21 లక్షలు అందజేశారు. కొండ్రెడ్డి బాపిరాజు రూ.5 లక్షలు, వై శ్రీనివాసు రూ.5 లక్షలు, పెండ్యాల కృష్ణ వేణి రూ.5లక్షలు, సింహాద్రి రామారావు, సత్యనారాయణ రూ.5 లక్షలు, వై.అరుణ రూ.5 లక్షలు, ఇతర దాతల ద్వారా ఇప్పటికి రూ.61.86 లక్షలు నిర్మాణ కమిటీకి అందింది. దాంతో నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. దాతల నుంచి సుమారు రూ.3 కోట్ల వరకు హామీలు వచ్చాయి. దీని నిర్మాణానికి రూ.6 కోట్లు ఖర్చవుతుందని అంచనా. వృద్ధాశ్రమం నిర్వహణకు రూ.2 కోట్లు డిపాజిట్ చేయాలని కమిటీ యోచిస్తోంది. ఈ ఆనంద నిలయం నిర్మాణంలో కింది భాగంలో 3 డార్మెటరీ హాలులు, కిచెన్ గది, డైనింగు హాలు, క్లినిక్, ఎంటర్ టైన్‌మెంట్ రూము నిర్మించనున్నారు. రెండో అంతస్తులో పేమెంట్, నాన్ పేమెంట్ గదులు, మూడో అంతస్తులో కొన్ని ఏసీ రూములు ఏర్పాటు చేయనున్నారు.



ఉంగుటూరులో ఆనంద నిలయం నిర్మిస్తున్న దృశ్యం

నిర్మాణ కమిటీ

వృద్ధాశ్రమం నిర్మాణానికి నగదు సహాయం అందిస్తానని తాడేపల్లిగూడెం వాసి చింతలపూడి చిన్న వీర్రాజు, ఉంగుటూరుకు చెందిన కొండ్రెడ్డి లీలావతి ఎకరం పొలం కేటాయిస్తానని ముందుకు రావడంతోపాటు మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, పలువురు దాతలు సహకారం అందించడంతో ఆనందనిలయం రూపుదిద్దుకుంటోంది. ఆనంద నిలయం నిర్మాణ కమిటీ చైర్మన్‌గా గుణ్ణం బుల్లబ్బాయి, కార్యదర్శిగా సాగిరాజు జానకి రామరాజు, కోశాధికారిగా చింతలపూడి చిన్న వీర్రాజు కమిటీగా ఏర్పడ్డారు. పాతూరి వంశీ, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు దాతలు సహకరిస్తున్నారు. ఆనంద నిలయం పూర్తయిన తరువాత జిల్లాలో మంచి వృద్ధాశ్రమంగా నిలుస్తుందని గుణ్ణం బుల్లబ్బాయి వివరించారు.

రీసర్వేతో భూ సమస్యలకు చెక్

పెదపాడు: వైఎస్సార్ జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంతో భూ యజమానులకు తమ భూములపై వేరొకరు సవాల్ చేయడానికి వీలులేని శాశ్వత హక్కులు కల్పించేందుకు పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు తెలిపారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడులో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షసర్వే నిర్వహణలో భాగంగా గ్రామంలోని రైతులతో కలిసి ముందుగా గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఆయన రైతుల నుద్దేశించి ప్రసంగించారు. ప్రతి స్థిరాస్థిని అత్యంత ఖచ్చితమైన భూ అక్షాంశ- రేఖాంశాలతో గుర్తిస్తామన్నారు. అభ్యంతరాలుంటే గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న గ్రామ సర్వే బృందాలకు అప్పీలు చేసుకుంటే సత్వరం సమస్యలు పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరీదు రెడ్డియ్య, డీటీలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొక్కిరపాడులో రీసర్వేలో భాగంగా రైతులతో గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

జెడ్పీ చైర్‌పర్సన్‌కు వీఆర్వోల సంఘం సత్కారం

పెదపాడు: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఘంటా పద్మశ్రీని జిల్లా వీఆర్వోల సంఘం నాయకులు రామానుజం శ్రీరామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పెదపాడు మండలంలోని వీఆర్వోలంతా కలిసి శనివారం చైర్‌పర్సన్ దంపతులను పూల మాలలతోను, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లా నాయకులు దామరాజు రవికుమార్, బెవర కోటేశ్వరావు, వెంకటేశ్వరరావు, పుట్టా అజయ్, పెదపాడు మండలంలోని వివిధ గ్రామలకు చెందిన పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాదరావును సత్కరిస్తున్న వీఆర్వోల సంఘం నాయకులు

మంచి నీటి ట్యాంకుల శుభ్రతపై నిర్లక్ష్యం

దెందులూరు: మండలంలో గ్రామగ్రామాన గ్రామ పంచాయతీల్లోని రక్షిత నీటి పథకం ట్యాంకులు శుభ్రతకు నోచుకోలేకపోతున్నాయి. గ్రామ, మండల స్థాయి, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పూర్తిగా నీటి ట్యాంకుల శుభ్రతను విస్మరించారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న వాటర్ ట్యాంకును పంచాయతీ ట్యాంక్ వాచ్‌మెన్ బ్లీచింగ్ వేసి క్లీనింగ్ చేయాలి. వెంటనే ట్యాంకు మీద శుభ్రం చేసిన తేది, తదుపరి నెలలో శుభ్రం చేయబోయే తేదీని నమోదు చేయాలి. ఈ రెండు పనులు మండలంలో ఏ గ్రామంలోనూ జరగటం లేదు. అధికారులు సైతం వాటర్ ట్యాంక్ క్లీనింగ్ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ట్యాంకులను శుభ్రం చేయకుండా నీటిని ట్యాప్‌ల ద్వారా సరఫరా చేస్తున్నారు. కలుషిత నీటిని సరఫరా చేయడంతో దెందులూరు మండలంలో ట్యాప్‌ల ద్వారా గ్రామ పంచాయతీ సరఫరా చేసే నీటిని తాగేవారి సంఖ్య క్రమంగా తగ్గింది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ట్యాంకుల శుభ్రతపై చర్చించిన దాఖలాల్లేవు. గ్రామ వాసులు ఆర్వో ప్లాంట్ నుంచి నీరు తెచ్చుకుని తాగడానికి ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రతి గ్రామంలో ట్యాంకులు క్లీనింగ్ చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

యోగాతో మానసిక దృఢత్వం

పెదవేగి : వ్యక్తిత్వ వికాసంతోపాటు మానసిక దృఢత్వానికి యోగ దోహదపడుతుందని. కొప్పాక ఆయుర్వేద డిస్పెన్సరీ వైద్యాధికారి దుర్గాభవాని అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొప్పాక, పెదవేగి, విజయరాయిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం యోగాపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాసనాలు వేయించడంతో పాటు వాటి ప్రాముఖ్యతను ఆమె వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు రూరల్ మండలం ఏర్పాటుపై హర్షం

దెందులూరు: కొల్లేరు గ్రామస్తుల హక్కుల పరిరక్షణ, జీవనోపాధి మెరుగుపరచటం, అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని మానవ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనికెళ్ళ మురళీకృష్ణ అన్నారు. శనివారం దెందులూరులో ఆయన మాట్లాడుతూ 13 రెవెన్యూ గ్రామాలతో ఏలూరు రూరల్ మండలం, తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటుపై వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జీవో విడుదల చేయడం హర్షనీయమని అన్నారు. ఏలూరు రూరల్ మండలం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి మురళీకృష్ణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకటన - దేవదాయ ధర్మదాయ శాఖ

ఏలూరు జిల్లా-ఏలూరు మండలం, నగరం, పవరు పేట, శ్రీ చెరుకువాడ వారి సత్రం తాలూకు భీమడోలు గ్రామంలో గల ఆర్.ఎస్.నెం.287 లో యు.8-58 సెంట్లు, ఆర్.ఎస్.నెం.282/1లో యు.5.80సెంట్లు వెరసి యు.9.38 సెంట్లు భూమి నందు సేద్యం చేసుకొనే హక్కునకు 3 సంవత్సరముల కాలమునకు అనగా 2023-24 నుండి 2025-26 సం। కాలమునకు గానుది.29-6-2023 తేది ఉ.11గం। లకు భీమడోలు గ్రామం (సంత మార్కెట్)లో వేం చేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున టెండరు-కమ్-బహిరంగ వేలం పాట జరుగును. ఆసక్తి కలవారు ధరావత్తు రూ.10,000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాటలో పాల్గొనువారు హిందువులై ఉండవలెను. పాట అయిన వెంటనే సదరు హెచ్చు పాటదారు ఒక సంవత్సరం నకు నగదు ముక్తా అడ్వాన్సుగా చెల్లించవలెను. షరతులు వర్తిస్తాయి.

ఏలూరు, ది.16.06.2023 — స.ర్లు. కార్యనిర్వహణాధికారి, 9866575779

పాడి రైతులకు వరం.. వైఎస్సార్ పశు బీమా

గణపవరం: పాడి రైతులకు వైఎస్సార్ పశు బీమా పథకం వరంలాంటిదని, ప్రతి రైతు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధకశాఖ జేడీ నెహ్రూబాబు అన్నారు. శనివారం గణపవరం మండలం పిప్పర పశువైద్య కేంద్రంలో వైఎస్సార్ పశు బీమా పథకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఈపథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి 5 గేదెలు లేదా ఆవులు, 50 వరకూ మేకలు, గొర్రెలకు ఈపథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇతర వివరాలకు ఆయా పశువైద్యకేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ఉపసంచాలకులు రామచంద్రరావు, సహాయ సంచాలకులు నాయక్, పిప్పర పశువైద్య అధికారిణి నాగజ్యోతి పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగావకాశాలు

దెందులూరు: స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఇకపై ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారని వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గూడపాటి పవన్‌కుమార్ అన్నారు. శనివారం అమరావతిలో ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు వీ.సునీల్‌రెడ్డిని ఆయన కలిశారు. పోతునూరులో పవన్‌కుమార్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఐటీ విభాగం గ్రామ, మండల, పట్టణ కమిటీలు, నిరుద్యోగ యువత, ఉద్యోగావకాశాలు, యువతకు వివిధ రకాల ట్రేడ్‌ల్లో శిక్షణ, ఇతర అంశాలపై చర్చించామని తెలిపారు.

దొంతవరం మాజీ సర్పంచి అడపా సూర్యారావు మృతి

ఉంగుటూరు: దొంతవరం మాజీ సర్పంచి అడపాసూర్యారావు (98) మృతి చెందారు. సుమారు 25 సంవత్సరాల పాటు ఆయన దొంతవరం సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామాభివృద్ధికి సేవలందించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, ఎంపీటీసీ సభ్యుడు కూనారాజు, పలువురు అభిమానులు, మాజీ ఎమ్మెల్యే గన్ని ఆంజనేయులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులు అడపా సూర్యారావు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారుడు అడపా పెద్దిరాజును, కుటుంబ సభ్యులను పరామర్శించారు. శనివారం గ్రామంలోనే అంత్యక్రియలు నిర్వహించారు.